నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
గురువారం 06 జూలై 2023



టీఆర్ఎస్ పార్టీలో నారాయణరెడ్డి చేరిక

నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో బీజేపీ సీనియర్ నాయకులు కోడిగుడ్ల నారాయణరెడ్డి తోపాటు పలువురు బుధవారం జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బాలానగర్‌లో చేరారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో ఉన్న ప్రజలు టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి బిజెపి. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు యువకులు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వెంకటాచారి పార్టీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పార్టీ లో చేరిన నాయకులు నారాయణ రెడ్డి , రామకృష్ణ , కాపేరా శ్రీను , కాపేరా నవీన్, యువకులు పాల్గొన్నారు

విద్యార్థులకు బుక్స్ పంపిణీ

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని పెద్దాయపల్లి శేరిగూడ గ్రామ ప్రభుత్వ పేద బీద విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్స్ సర్పంచ్ శంకర్చతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి స్నేహ ఫౌండేషన్ ఇంఛార్జి రాజామోహన్ రెడ్డి వారి సిబ్బంది వార్డు సభ్యులు సమీఉల్లా, శిరీష, నవీన్ గ్రామస్థులు నిజం, నరేందర్ రెడ్డి, వెంకటేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరాశలో రైతులు

- కానరాని కారుమబ్బులు..
- మొలకెత్తని పత్తి విత్తులు..
- రైతులను ప్రభుత్వమే అదుకోవాలి

వేసిన విత్తులు కూడా మొలకెత్తుతాయో లేదో అన్న భయం పట్టుకుంది.కారు మబ్బు కానరావడం లేదు. కార్తెలు దాటి పోతున్న వర్షం కరుణించడం లేదు. తొలకరి చినుకుతో భారీ ఆశల నడుమ పత్తిసాగు చేసిన రైతు వానలు కురవక తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పత్తి విత్తును కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు.

నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్ ఉమ్మడి మండలంలో నేటికీ భారీ వర్షాలు కురియకపోవటంతో నైరుతి వచ్చినా కానీ పెద్దలు వానలు మాత్రం పడటం లేదు. ఏటా ఈ పాటికి పత్తి విత్తులు పెట్టి 10 రోజులు అయ్యేది. కానీ ఈ ఏడాది వానలు లేక లేటయ్యింది. వేసిన విత్తులు కూడా మొలకెత్తుతాయో లేదో అన్న భయం పట్టుకుంది.కారు మబ్బు కానరావడం లేదు. కార్తెలు దాటి పోతున్న వరుణుడి కరుణించడం లేదు. తొలకరి చినుకుతో భారీ ఆశల నడుమ పత్తిసాగు చేసిన రైతు వానలు కురవక తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పత్తి విత్తును కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. బిందెలు , డ్రమ్ములతో నీళ్ల పోస్తూ విత్తనం పాడవకుండా కాపాడుకుంటున్నారు. సకాలంలో వానలు కురిసేలా వరుణ దేవుడు దీవించాలని కోరుతూ ఊరురా గ్రామ దేవతలకు జలాభిషేకం చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. మేఘాలవైపు ఆశగా చూస్తున్నా వరుణిడి జాడ మాత్రం కానరావడం లేదు.

కానరానికారుమబ్బులు.. మొలకెత్తని పత్తి విత్తనాలు

ఇప్పటికే తొలకరి జల్లులతో పచ్చగా కనిపించాల్సిన



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పల్లెలు వాన చినుకు లేక మోడుబారి దర్శనమిస్తున్నాయి. ఏరువాకతో పండుగ వాతావరణంలో ఉండాల్సిన రైతు చినుకు జాడ కనిపించక ఆందోళన చెందాల్సిన పరిస్థితి. రోహిణి కార్తెకు వానలు షురూ అవ్వాలి. మృగశిరకు భారీ వర్షాలు కురవాలి. ఆరుద్ర కార్తె కూడా దాటిపోయింది. అయినా వాన జాడ మాత్రం కనిపించడం లేదు. వానకాలం ప్రారంభమై నెల రోజులు దాటినా ఆశించిన మేరా వర్షాలు పడటం లేదు. జిల్లాలోని షాద్‌నగర్ బాలానగర్ నవ పేట రాజాపూర్ జడ్చర్ల పలు ప్రాంతాలలో , ఇచ్చోడ మండలాల పరిదిలో లక్షా వేల ఎకరాల్లో సాగు చేసిన పత్తి పంట ఎండిపోయే ప్రమాదం లో పడింది. విత్తనాలు మొలకెత్తకపోవడంతో తీవ్ర ఆందోళనలో పడిపోయారు పత్తి రైతులు. జూన్ రెండో వారంలో వేసిన పంటలు మొలకెత్తకపోవడంతో జూన్ మూడో వారంలో కురిసిన వర్షాలకు మరోసారి పత్తి విత్తనాలు నాటారు రైతులు. అయితే ఈసారి మూడు రోజులు మురిపించిన వానలు.. వారం రోజులు దాటినా కానరాక పోవడంతో ఆ పంటలను కాపాడుకునేందుకు బిందెలతో నీళ్ల పోయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎకరా లోపు అయితే బిందెలతో నీళ్ల పోసి కాపాడుకోగలమని.. ఎకరానికి పైగా ఉన్న పొలాల్లో వేసిన పత్తి పంటపై ఆశలు వదులుకోవాల్సిందే అంటున్నారు పత్తి రైతులు. వ్యవసాయ బావులు ఉన్న వారు ఇప్పటికే తడులు పెడుతున్నా బావుల్లో కొద్దిపాటి నీరే ఉండడంతో వారిలో కూడా ఆశలు ఆవిరవుతున్నాయి. మరో రెండు రోజుల్లో వర్షాలు కురియకపోతే ఈసారి తీవ్ర నష్టాల భారీన పడే ప్రమాదం పత్తిరైతులు అన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



మహమ్మదాబాద్ : పేదల అభ్యున్నతే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కంచింపల్లి గ్రామంలో పల్లెబాటలో భాగంగా వివిధ అభివృద్ధి పనులను శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత తొమ్మిది సంవత్సరాల నుంచి కింద గ్రామాల్లో అనేక సమస్యలతో సర్పంచులు సతమతం అయెవారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సమస్యలు శాశ్వతంగా పరిష్కారం చేసిందని తెలిపారు.రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజలకు కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ నీరు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ ఆంజనేయులు,ఎంపీటీసీ లక్ష్మి రాజు, పిఎసిఎస్సి వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, గండీడ్ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంట్యానాయక్, మహమ్మదాబాద్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి,నాయకులు రామ్ లాల్, రాజేశ్వర్, అశోక్ రెడ్డి, సత్తయ్య రాజుగౌడ్, పి.కృష్ణయ్య గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

'పెన్షనర్లకు న్యాయం చేయాలి'



మహబూబ్ నగర్ : పెన్షనర్లకు న్యాయం చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాందాస్, కిష్టయ్య డిమాండ్ చేశారు. బుధవారం పెన్షనర్ల కమిటీ పిలుపుమేరకు పెన్షనర్ల అపరిస్కృత సమస్యల పరిష్కరిం చాలని డిటిఓ కార్యాలయం ముందు నిరసన తెలిపి, వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పెన్షనర్స్ సమస్యలపై దశల వారి పోరాటంలో భాగంగా మొదటి దశలో భాగంగా జిల్లా కోశాధికారి కార్యాలయం ముందు పెన్షనర్స్ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. పెన్షనర్ల సమస్యలల్లో ప్రధానంగా ప్రతినెల మొదటి తేదీన పెన్షన్లు చెల్లించాలన్నారు. పెండింగులో ఉన్న డిఆర్ లను విడుదల చెయ్యాలని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఎం.శ్రీనివాసులు, మజహరుల్లా కొత్వాల్, కోశాధికారి, పి. మృత్యుం జయ రాజు, నాయ కులు జనార్దన్, శాంతన్న, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



నవతెలంగాణ రాజాపూర్

రాజ గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 19 వేలు ఇవ్వాలని, జీవో నెంబర్ 51ని సవరించి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, జులై 6 నుండి గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె చేపడుతున్నామని సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజు రాజాపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర వ్యాప్త సమ్మె గోడ పత్రికను విడుదల చేస్తూ వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారు. వీరిలో పారిశుద్ధ్య కార్మికులు స్వీపర్లు పంప ఆపరేటర్లు ఎలక్ట్రీషన్లో డ్రైవర్లు కారోబార్లో బిల్ కలెక్టర్లు వివిధ క్యాటగిరిలో విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 ని వెంటనే రద్దుచేసి కార్మికులందరికీ కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్ అల్వాల్ రెడ్డి, చెన్నయ్య, పద్మ, సత్యమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

'అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు'

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో బుధవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు మనబడి మనబడి కార్యక్రమంలో భాగంగా రాజాపూర్ జడ్పీ హెచ్ఎస్ హైస్కూల్లో డిజిటల్ క్లాసులను పరిశీలించారు. స్కూల్లో మరుగుదొడ్లు, నూతన తరగతి గదిలు స్కూల్ బిల్డింగ్




మరమ్మతులు, డ్రింకింగ్ వాటర్ సమస్యలను పరిష్కరించామన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని మొదటి ర్యాంకులో పాస్ అవ్వాలని కోరారు. అనంతరం పార్టీ మీటింగ్ లో రాజాపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ బచ్చి రెడ్డి దాదాపు 80శాతం పనులు పూర్తయ్యాయన్నారు. మిగతా 20 శాతం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చొరవతో త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాజాపూర్ మండల కేంద్రానికి గృహలక్ష్మి పథకం 50 ఇండ్లు ఇస్తామన్నారు. ఆసరా పెన్షన్ సమస్యలపై, రేషన్ కార్డు సమస్యలు త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఆయన ఎవరో వచ్చి ఏదో మాయ మాటలు చెప్పినంత మాత్రాన నమ్మొద్దని ఒకటికి రెండుసార్లు ఆలోచించి పనిచేసేవాడికే ఓటేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, జడ్పిటిసి మోహన్ సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు బచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, రైతుబంధు సమన్వయ సమితి మండల అధ్యక్షులు హనుమగళ్ళ నర్సింలు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులుశ్రీశైలం యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రజిని జగన్ నాయక్, మోహన్ రెడ్డి కో ఆప్షన్ నెంబర్ అల్తాఫ్, ఉప సర్పంచ్ అల్లే శ్రీను, వివిధ సంఘ నాయకులు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిక

మహమ్మదాబాద్ : తెలంగాణను కేసీఆర్ అభివృద్ధి చేస్తున్న విధానాన్ని చూసి పరిగి నియోజక వర్గాన్ని కంచింపల్లి గ్రామాన్నిఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి అభివృద్ధి చేసే విధానాన్ని చూసి కంచింపల్లి గ్రామ ఎంపీటీసీ దంపతులు లక్ష్మి ఆమె భర్త రాజు కాంగ్రెస్ పార్టీ వీడి బుధవారం ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ పార్టీ కండువా కప్పుకొని బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు, కంచింపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్న విధానాన్ని చూసి కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజకుమార్ రెడ్డి, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ఆంజనేయులు,పిఎసిఎస్సి వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, గండిడ్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెంట్యనాయక్, మహమ్మదాబాద్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి, నాయకులు రామ్ లాల్, అశోక్ రెడ్డి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్యే

కొల్లాపూర్ రూరల్ : గేమ్యా నాయక్ తండాలో తాగడానికి నీరులేని పరిస్థితిలో ఎమ్మెల్యే భీరం హర్ష వర్ధన్ రెడ్డి ఆర్థిక సహకారంతో గతవారం రోజుల క్రితం ఎమ్మెల్యే తండాను సందర్శించారు. ఈ సందర్భంగా తాండ ప్రజలు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. తక్షణమే బోరు



వేయించి బుధవారం గ్రామ సర్పంచ్ దశరథ నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాండ నాయకులు సతీష్ ,నరసింహ, బాలు నాయక్, జెజ్యా గోపాల్, సోముల రాములు , పాల్గొన్నారు

దక్షిణ కొరియా తరహాలో అమ్యూజ్ మెంట్ పార్కు

- తెలంగాణకు కొరియా తరహా పర్యాటక అందాలను తీసుకువస్తాం
- మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ : దక్షిణ కొరియాలో ఉన్న అత్యుతమైన పర్యాటక సొబగులను తెలంగాణ లోనూ తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంగళవారం నాడు దక్షిణ కొరియా రాజధాని సియోల్ లో అధి కారులతో కలిసి మంత్రి పర్యటించారు. సియోల్ నగరంలోని డి- మిలిటరీ జోన్ సమీపంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ అమ్యూజ్మెంట్ పార్క్ ఎంతో అద్భుతంగా ఉందని... ప్రపంచ పర్యాటకులను ఈ పార్కు ఎంతగానో



ఆకర్షిస్తున్నదని మంత్రి కొని యాడారు. సియోల్ నగరంలో ఉన్న ఈ చిల్డ్రన్ అమ్యూజ్మెంట్ పార్క్ తరహాలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో రాబోయే 5 నెలల్లో నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి కూడా తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. శిల్పారామం వెనుక వైపు ఉన్న ఖాళీ ప్రదేశంలో ఈ అమ్యూజ్మెంట్ పార్క్ ఏర్పాటు చేస్తామని... చిన్నపిల్లలు యువతను ఈ పార్క్ ఎంతగానో ఆకట్టు కోనుందని ఆయన వెల్లడించారు. పర్యాటకశాఖ ఎం.డి మనోహర్ తో కలిసి మంత్రి ఈ అమ్యూ జ్మెంట్ పార్కును సందర్శించారు. పార్క్ నిర్వా హకులతో పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రాన్ని రాష్ట్రంలోనే ప్రఖ్యాత టూరిజం డెస్టినేషన్ గా మార్చడమే తమ ధ్యేయమని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. సియోల్ తరహా అమ్యూజ్మెంట్ పార్క్ ను మహబూబ్ నగర్ లో ఏర్పాటు చేసిన తర్వాత హైదరాబాదులోనూ తీర్చిదిద్దుతామన్నారు. ట్యాంక్ బండ్, సస్పెన్షన్ బ్రిడ్జ్, ఐలాండ్, శిల్పారామం, కెసిఆర్ అర్బన్ ఎకో పార్క్, టెంట్ సిటీ, మన్యంకొండ రోప్ వే తదితర టూరిజం అట్రాక్షన్స్ తో మహబూబ్ నగర్ కు ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు పెద్ద ఎత్తున తరలి వచ్చేలా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

ప్రభుత్వ స్కూల్స్ స్వీపర్స్ ఆకలి గోస పట్టదా : ఏఐటీయూసీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రభుత్వ బడులలో దశాబ్దాల తరబడి కేవలం పదఆరు వందల ఇరవై మూడు రూపాయల చాలీచాలని వేతనంతో పనిచేస్తున్న ప్రభుత్వ స్కూల్స్ స్వీపర్స్ ఆకలి గోస ప్రభుత్వానికి పట్టాదా అని ఏఐటియూసి అనుబంధం తెలంగాణ స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోష ప్రశ్నించారు. బుధవారం స్కూల్ స్వీపర్ల న్యాయమైన సమస్యల సాధనకై జరుగుతున్న రిలే



నిరాహార దీక్షలు 16 వ రోజుకు చేరింది. టీటీడీ కల్యాణ మండపం ముందు జరుగుతున్న దీక్ష శిబిరానికి ఏఐటీయూసీ రాష్ట్ర నేతలు మోష,విజయ రాములు, సురేష్ లు సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ నిరాహార దీక్షలో ఏఐటీయూసీ రాష్ట్ర నేత కే.విజయ రాములు, స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గట్టన్న, ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి.సురేష్, స్వీపర్లు వెంకటయ్య, శ్రీశైలం, బాలస్వామి, నారాయణ, భరత్, అంజమ్మ , పద్మమ్మ, వెంకటమ్మ బాలమ్మ శ్వేత కవిత తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌జోన్‌లో పాలమూరుకు అన్యాయం

- జీవో నం., 46 ను వెంటనే రద్దు చేయాలి
- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి



మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జోన్ వ్యవస్థలో జోగులాంబ జోన్ పోలీస్ శాఖ రిక్రూట్మెంట్ పరీక్షలలో పాలమూరు నిరుద్యోగ అభ్యర్థులకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఇటీవల పరీక్షలు రాసి రాత సాధించిన అభ్యర్థులతో కలిసి విలేకరులతో మాట్లాడినారు. ఏప్రిల్ 4 వ తేదీ 2022 రోజు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 46 ను వెంటనే రద్దు చేయాల్సిందిగా డిమాండ్ చేసినారు. రాష్ట్రంలో నియామకాలు జరుగుతున్న పోలీసు రిక్రూట్మెంట్లో 46 జీవో వల్ల నిరుద్యోగ యువకులకు తీరని నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 16,500 పోలీస్ పోస్టులు భర్తీ చేస్తున్న క్రమంలో మూడు నుంచి నాలుగు రకాలు రాష్ట్ర స్థాయి పోస్టులు ఉన్నాయని తెలిపారు. అందులో టిఎస్ఎస్పి తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ పోస్టులు రాష్ట్ర స్థాయి కేడర్ పోస్టులు అయితే జీవో నెంబర్ 46 ప్రకారం జిల్లాల్లో స్థానికత ఆధారంగా సెలక్షన్ చేస్తున్నారని తెలిపారు.. పోస్టు లేమో రాష్ట్ర స్థాయి పోస్టులు కానీ, సెలక్షన్ లు జిల్లా స్థాయిలో చేయడం ఎంతవరకు సమంజసం ప్రశ్నించారు. ముఖ్యంగా 4928 పోస్టులకు టీఎస్ఎస్పి పోస్టులు ఉంటే, 2486 పోస్టులు జోన్ 2 కు కేటాయించాలని తెలిపారు. ఆ జోన్ 2 పరిధిలో ఉన్న జిల్లాలకు 2శాతం, 3శాతం అని కేటాయించడం వల్ల నిరుద్యోగులకు నష్టం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా మహబూబ్ నగర్, రంగారెడ్డి, ములుగు, సూర్యాపేట, నల్గొండ, వికారాబాద్, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్, వనపర్తి లాంటి జిల్లాలకు ఎక్కువగా నష్టం జరుగుతుందన్నారు.. కావున వెంటనే జీవో నెంబర్ 46ను రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఈ జీవోను రద్దు చేసి పాత పద్దతిలోని అభ్యర్థులను సెలక్షన్ చేయాలని కోరారు. జిల్లాకు చెందిన మంత్రులు వెంటనే స్పందించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై మహబూబ్ నగర్ లో కానిస్టేబుల్ పరీక్ష రాసినటువంటి నిరుద్యోగ యువకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ ద్వారా జీవో రద్దును డిమాండ్ ను తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ కన్వీనర్ సి జే బెనహర్. పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ నిరుద్యోగులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు తలనొప్పిగా మారిన కొత్త మండలం ఏర్పాటు..!

- ఆందోళన బాట పట్టిన నాయకులు
- ఎమ్మెల్యే ఎక్కడికి వెళితే అక్కడ నిలదీత

నవతెలంగాణ- కల్వకుర్తి

రాష్ట్రంలో కొత్త మండలాలు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ నేపథ్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలో సైతం ఇర్విన్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేసింది. దీంతో నియోజవర్గంలో నూతన మండ లాల కోసం వివిధ పార్టీల నాయకులు ఆందోళన బాట పట్టారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎక్కడికి వెళ్ళినా అక్కడ నాయకులు నిల దీస్తున్నారు. కొత్త మండలాల ఏర్పాటు ఎమ్మెల్యేకు తలనొప్పిగా మారింది. తలకొండపల్లి మండల పరిధిలోని గట్టి ఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గత కొంతకాలంగా నాయకులు కార్యకర్తలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో మండలాల ప్రకటన వచ్చింది. దీంతో అన్ని పార్టీల నాయకులు ఆందోళన బాట పట్టారు. రెండు రోజులుగా గ్రామంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టి నిరసన వ్యక్తం చేస్తున్నారు. నిన్న కడ్తాల్ మండలం కర్కల్ పహాడ్ గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యేను గట్టి ఇప్పలపల్లి గ్రామానికి చెందిన నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతుండగా ఎమ్మెల్యే వారిపై చిందులు వేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడంతో నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికలలో మా గ్రామానికి నువ్వు ప్రచారానికి ఎలా వస్తాయో చూస్తామంటూ హెచ్చరించారు.





కల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతి పేట గ్రామాన్ని మండల కేంద్రంగా చేయాలని పరిసర గ్రామాల ప్రజలు గత కొంతకాలంగా ఆందోళన కార్యక్రమాలు చేప డుతున్నారు. గతంలో దాదాపు రెండు నెలలపాటు రిలే నిరాహార దీక్షలు సైతం చేశారు. అయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోలేదు. రెండు రోజుల క్రితం అభివృద్ధి పనులను పరిశీలించడానికి గ్రామానికి వెళ్ళిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు చుక్కలు చూపించారు. ఆయన ప్రసంగిస్తున్న సమయంలో అడిగడుగున అడ్డు తగిలి మండల కేంద్రం ఎప్పుడు ఏర్పాటు చేస్తారు అంటూ నిలదీశారు దీంతో ఆయన ఏదో ఒకటి చెప్పి అక్కడి నుంచి బయటపడ్డారు. కొత్త మండలాల ఏర్పాటు ప్రక్రియ కల్వకుర్తి నియోజకవర్గం లో అధికార పార్టీలో చిచ్చు రేపింది. అధికార పార్టీ నాయ కులు సైతం నిరసనగలం వినిపి స్తున్నారు. నియోజ వర్గంలో ఈ పరిణామాలు ఎంతవరకు దారితీస్తాయో వేచి చూడాలి.

రేపు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా



వనపర్తి : భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్ ను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం (7)న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ తెలిపారు. గోపాల్పేట్ మండలంలోని ఏదుల గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో వెల్ఫేర్ బోర్డులో రూ.1800 కోట్లు నిధులున్నాయన్నారు. వీటిని కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని కోరారు. వెల్ఫేర్ బోర్డులో నమోదు అయ్యుండి 60 ఏళ్లు నిండిన కార్మికునికి ఆ నిధుల నుంచి ప్రతినెల రూ.5000లచొప్పున పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తదితర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కార్మికులు నరేందర్, అబ్దుల్లా, నాగన్న, శ్రీశైలం, ఉషన్న, కృష్ణయ్య, మల్లయ్య, నాగరాజు, రాముడు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం : జిల్లా పంచాయతీ అధికారి



పెబ్బేరుగండ్ల : పౌష్టికాహారంతోనే ఆరోగ్యంగా ఉంటారని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ అన్నారు. మండలంలోని కల్వరాల గ్రామంలో అంగన్వాడీ సెంటర్ ను, గ్రామపంచాయతీ సందర్శించారు. గ్రామస్తులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అంగన్వాడి సెంటర్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికారం అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దన్నారు. అనంతరం వీపనగండ్లలోని నర్సరీని, మన ఊరు మనబడి స్కూల్లో సందర్శించి మాట్లాడారు. వర్షాలు కురుస్తున్నందువల్ల మొక్కలు నాటేందుకు సిద్ధం కావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామాల సర్పంచులు రఘునాథ్ రెడ్డి , నరసింహారెడ్డి , ఎంపీ ఓ బద్రీనాథ్ , పంచాయతీ కార్యదర్శులు కురుమన్న , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై కఠిన చర్యలు : కలెక్టర్

నవ తెలంగాణ - వనపర్తి

జిల్లాలో మాదక ద్రవ్యాల ఉత్పత్తి, వాడకం పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. నశాముక్త్ భారత్ లో భాగంగా ఐ.డీ. ఓ.సీ సమావేశ మందిరంలో నార్కోటిక్స్ కమిటీ జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించగా కమిటీకి కలెక్టర్ అధ్యక్షత వహించగా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి కన్వీనర్గా వ్యవహరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల వాడకం, నియంత్రణకై నార్కోటిక్ జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగా నేడు మొదటి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో గంజాయి ఉత్పత్తి లేదా ఇతర మత్తు పదార్థాలు తయారు చేయడం లేదా ఇతర ప్రాంతాల నుండి రవాణా కావడం, వాటిని స్వీకరిస్తున్న వారి వివరాలు రాబట్టేందుకు టాస్క్ ఫోర్స్ టీం పనిచేస్తుందని పేర్కొన్నారు. సమాచారం తెలుసుకోవడమే కాకుండా సమాచారం అందిన వెంటనే దాడి చేసి పట్టుకునేందుకు సిద్ధంగా ఉంటారని తెలిపారు. అయితే అంతకు ముందు జిల్లాలో ఎవరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తున్న వారు ఉన్నారా ఎలాంటి ప్రదేశాల్లో ఉన్నారు వారికి మాదక ద్రవ్యాలు ఇక్కడి నుండి సరఫరా అవుతుంది అనే వివరాలు సేకరించడానికి కమిటీలోని ఆయా శాఖల అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యాలయాల పై దృష్టి పెట్టాలని, విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే అనర్థాలు, చట్ట ప్రకారం తీసుకునే చర్యల పై అవగాహన కల్పించాలని సూచించారు. తెలిసి తెలియని వయసులో కొంత మంది విద్యార్థులు చెడు సాంగత్యం వల్ల చెడు అలవాట్లకు గురి అయి వారి జీవితాలు నాశనం చేసుకుంటారు అన్నారు. యువత చెడు అలవాట్లకు దూ రంగా ఉండే విధంగా అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైనా గంజాయి సాగు లేదా ఇతర మాదక ద్రవ్యాల ఉత్ప త్తి జరుగుతుంటే మాత్రం అలాంటి వారిపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలు ఉంటే వారిని వైద్యం చేయించి తిరిగి మామూలు మనిషిగా మార్చేందుకు చర్యలు తీసుకో వడం జరుగుతుందన్నారు. ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి మాట్లా డుతూ మాదక ద్రవ్యాల వినియోగం, ఉత్పత్తి పై ఉక్కుపాదం మోపేందుకు ప్రత్యేక బృందం సిద్ధంగా ఉందని, అయితే ఎవరో ఒకరు మాదక ద్రవ్యం తీసుకుంటున్న వారి పై కాకుండా అసలు అది ఎక్కడి నుంచి సరఫరా అయ్యింది.. అసలు మూలం ఎక్కడుందో తెలుసుకోవడం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రతి నెల కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకొని తమకు అందిన సమాచారాన్ని పంచుకోవడం, ఎప్పటి కప్పుడు కొత్త ఆలోచనలో ముందుకు పోవడం జరగాలని అన్నారు. జిల్లాలోని ఎవరైనా మాదక ద్రవ్యాలు వాడుతున్నట్లు తెలిసిన లేదా ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిసిన వెంటనే 100 నెంబరు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారంఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఆర్డీవో పద్మావతి, డ్రగ్ ఇన్స్పెక్టర్ రష్మి, సెంట్రల్ ఇంటలిజెన్స్ బ్యూరో డి.ఎస్.పి అవినాష్, ఎస్. ఐ, ఎఫ్.ఆర్. ఒ మహేందర్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారిగా జాకీర్ హుస్సేన్, విద్యా శాఖ, వ్యవసాయ శా ఖకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.



ఉపాధి హామీని కాపాడుకోవాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



వనపర్తి : వామపక్షాల పోరాటాలతో కేంద్రం మెడలు వంచి ఎన్డీఏ హయాంలో సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఆ వ్యవసాయ కార్మికులు కూలీలు కాపాడుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు . బుధవారం గోపాల్పేట మండలం మున్నూరు గ్రామంలో ఉపాధి హామీ కూలీలను సమావేశపరిచి వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధి హామీ కులీలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ సీపీఎం ఇతర వామపక్షాల ఒత్తిడితో వచ్చిన జాతీయ గ్రామణ ఉపాధి హామీ చట్టం అమలులో అనేక లోపాలున్నాయని చెప్పారు. వారం, వారం కూలీ చెల్లించాలని చట్టం చెప్పినా ఈ గ్రామం లో కూలీ చెల్లించలేదని అన్నారు. రోజు కూలీ రూ. 272 ఎక్కడ ఇవ్వలేదని, 100లు వస్తుందన్నారు. పెరిగిన ధరలతో ఎలా బతకాలని ప్రశ్నించారు. కేరళలో ఉపాధి కూలి రూ.836లు ఇస్తున్నారన్నారు. తెలంగాణ లో కూలి రూ. 600 లు ఇవ్వాలన్నారు. పనిముట్లు ఇవ్వాలని చట్టం చెపుతున్న చట్టం వచ్చాక ఒక్కసారి తప్ప నేటికీ ఇవ్వలేదన్నారు. కేంద్ర బడ్జెట్ లో ఉపాధి కి రూ. 30వేల కోట్ల రూపాయలు కోత పెట్టిందన్నారు. ఉపాధి హామీ పనులు 200 రోజులు పని కల్పించాలన్నారు. ఉపాధి హామీ పనుల చట్టాన్ని మున్సిలిటీల్లోకి విస్తరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు కావాలి రాములు, శాంతమ్మ, మనెమ్మ, గుండు శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తుల ఆందోళన



ఆత్మకూరు : అమరచింత మండలంలోని కొంకన్‌వానిపల్లి గ్రామ సమీపంలోని వాగుపై నిర్మించిన వంతెన నిర్మాణం సక్రమంగా లేకపోవడంతో బుధవారం ఉదయం పై నుంచి రావడంతో గ్రామస్తులకు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు బ్రిడ్జీ వద్ద నీరు నిలువడంతో రాకపోకలు నిలుపుదలతో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై శివ, ఏఈ. తదితరులు నీటి నిలువ ప్రదేశానికి చేరుకుని గ్రామస్తులకు చర్చించారు. ఇట్టి విషయమై గ్రామస్తులు బ్రిడ్జీ పెద్దగా నిర్మించాలని, నాణ్యతలేని నిర్మాణంతో ఇలా నీటి ఆగిపోతున్నాయని సంబంధిత అధికారులకు వివరించారు. ఈ విషయంపై అధికారులు, ఎమ్మెల్యే వచ్చి హామీ ఇవ్వాలని పట్టుబట్టారు. అంతలోనే ఏఈ. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఎంత ఖర్చైనాఇస్తానని అంటున్నాడని, పనులు ప్రారంభించాలని గ్రామస్తులు కొందరు కలిసి పనిచేయుటకు ముందుకు రావాలని కోరారు. స్థానిక ఎస్సై మూడు రోజుల్లో సమస్యను పరిష్కారానికి.. పనులు ప్రారంభించుటకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్ర మంలో గ్రామస్తులు వెంకటన్న, అంజి , కుతుబ్, మహేష్ ,కృష్ణయ్య పాల్గొన్నారు.

రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి
- వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ



కొత్తకోట : రైతు బంధావుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మదనాపురం కేంద్రంలో రూ.10 లక్షలతో మహిళ సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే రూ.20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలో రూ.8.5 లక్షలతో పునర్నిమించిన మండల ప్రజా పరిషత్ భవనంను ప్రారంభించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు రైతు బీమా చెక్కులు ఒక్కొక్కరికీ రూ.5 లక్షల చొప్పున అందజేశారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మదనపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 52 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 1,00,116/- రూపాయల చొప్పున 52,06,032/-ల కల్యాణ లక్ష్మీ-షాదిముభారక్ చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కక్ష సాదింపు చర్యగా రైతులను ఇబ్బందులకు గురి చేయాలనే దురుద్దేశంతో రైల్వే గేటు మూసివేసారని అన్నారు. గేటు అవతల ఉన్న పొలాలకు 150 రైతులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి వారి ఇబ్బందులు తొలగించాలనే సదుద్దేశంతో రూ. 23లక్షలు ప్రత్యేక నిధులు తెచ్చానని అన్నారు. బ్రిడ్జీ ఏర్పాటు చేయాలని 150మంది రైతుల కోరిక మేరకు నిధులు తీసుకొచ్చానని తెలిపారు. గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి ఏదోక విదంగా అందుతున్నాయని అన్నారు. అనంతరం రామన్ పాడ్ గ్రామం మండల సర్పంచ్ ల సంగం అధ్యక్షుడు రామన్ పాడ్ సర్పంచ్ కురుమూర్తి మాతృమూర్తి కొన్నిరోజుల క్రితం మరణించారు. ఆమె దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కృష్ణయ్య, ఎంపీపీ పద్మావతమ్మ, మదానపురం సర్పంచ్ రామ్ నారాయణ, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ రెడ్డి, వెంకట్ నారాయణ, నాగన్నబిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి, రాములు, బాలకృష్ణ, జయంతి, చంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



కనీస సౌకర్యాలు కల్పించాలి

- ఐద్వా జిల్లా సహాయ కారదర్శి సాయి లీలా



వనపర్తి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాలలో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి గద్వాల సాయి లీల డిమాండ్ చేశారు. వనపర్తి మండలం అప్పాయిపల్లి గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో జిల్లా సహాయ కార్యదర్శి గద్వాల సాయి లీల ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి సర్వే నిర్వహించరు. ఈ సందర్భంగా సాయిలీల గ్రామంలో ఉపాధి కూలీలను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశాలలో టెంట్లు, మెడికల్ కిట్లు, వాటర్ సప్లై లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూలీ డబ్బులు సరిగ్గా రావడంలేదని పాత కూలీ డబ్బులు పెండింగ్లో ఉన్నాయని, అమౌంట్ కొలత ప్రకారం ఇస్తున్నప్పటికీ కొంత బ్యాంకు, కొంత పోస్ట్ ఆఫీస్ ద్వారా ఇవ్వడం ద్వారా ఏ అకౌంట్లో డబ్బులు పడుతున్నాయో తెలియడం లేదని కూలీలు వాపోయారన్నారు.పనిచేస్తున్న ప్రదేశాలలో పొడగాటి పాములు సంచరిస్తున్నందువలన భయాందోళనలకు గురవుతున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని ఏటా నిర్వీర్యం చేస్తూ.. వస్తుందని, దానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పై సమస్యలు పరిష్కరించి ఉపాధి హామీ పనుల చట్టాన్ని పకడ్బందీ చేసి చట్టాన్ని రక్షించాలని కోరారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



ఆత్మకూరు : అమరచింత పట్టణంలోని హరి హర అయ్యప్ప స్వామి దేవాలయం ఆరో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరై పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, మాజీ ఎంపీటీసీ మహాకాళి , విష్ణు, మనస్, భగవంతు ,వెంకటేష్, చాంద్ పాషా ,హరీష్ గౌడ్, నరసింహ గౌడ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు పార్టీలు సహకరించాలి : కలెక్టర్



వనపర్తి : రానున్న ఎన్నికలను వనపర్తి జిల్లాలో సజావుగా విజయవంతంగా నిర్వహించేందుకు పొలిటికల్ పార్టీ ప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.బుధవారం ఉదయం ఈ.వి.యం గోదాము పార్టీ ప్రతినిధుల సమక్షంలో నెలవారీ తనిఖీ చేసి అందులో ఎఫ్.ఎల్.సి సందర్భంగా డిఫెక్ట్ ఉన్నవిగా గుర్తించిన 17 బ్యాలెట్ యూనిట్లు, 3 కంట్రోల్ యూనిట్లు, 1 వివి ప్యాట్ ను మరమ్మతుల నిమిత్తం హైదరాబాద్ లోని ఈ.సి. ఐ. ఎల్ కు తరలించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో ఎస్.ఎస్.ఆర్ ఎలక్టరల్ రోల్ జాబితా, నూతన ఓటర్ల నమోదు, పోలింగ్ స్టేషన్ల మార్పు, పార్టీ తరపున బూత్ లెవల్ ఏజెంట్ ల నియామకం పై సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్, 1 2023 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకుంటున్న యువత ముందుగానే ఓటరు జాబితాలో పేరు నమోదుకు చేసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి యువతి యువకుడు తన పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకునే విధంగా బూత్ స్థాయిలో అవగాహన కల్పించాలని పార్టీ ప్రతినిధులను కోరారు.ప్రస్తుతం 3547 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిశీలించడం జరుగుతుం దన్నారు.తుది ఓటర్ జాబితా అక్టోబర్ 4న వెలువరించడం జరుగుతుందని తెలిపారు. ఇంతకు ముందు వెలువరించిన ఓటరు జాబితాలో ఒకే రకమైన ఫొటో, ఒకే రకమైన పేరు, వివరాలు ఉన్న వారి పేర్లు దాదాపు 15 వెలు గుర్తించడం జరిగిందన్నారు. అందులో నుండి పరిశీలన అనంతరం సుమారు 7 వేల వరకు తొలగించినట్లు తెలిపారు. ప్రస్తుతం వనపర్తి జిల్లాలో 290 పోలింగ్ స్టేషన్లో 175 లొకేషన్ లలో ఉన్నాయని వాటిని మార్చేందుకు అవకాశం ఉన్నవాటి ప్రతిపాదనలు పంపించాలని తెలియజేశారు. ఒకే చోట రెండు కన్నా ఎక్కువ పోలింగ్ బూతులు లేకుండా చూడాలని సూచించారు. ఈ సారి ఎన్నికలలో 80 సంవత్సరాల వయస్సు పైబడిన వారు, సదరం సర్టిఫికెట్ కలిగి ఉన్న దివ్యాంగులకు ఇంటి నుంచే ఓటు వేసే విధంగా ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. ఇందుకు వారు ఫారం 12-డి ద్వారా తన పేరు నమోదు చేయించుకోవాలని సూచించారు. ఒకసారి 12 డి లో నమోదు చేసుకున్నాక ఎట్టి పరిస్థితుల్లోనూ తిరిగి పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి రానివ్వరనే విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు.ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. వనపర్తి జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేరకు ఈ.వీ.ఎం లు ఉన్నాయని వాటిని ఇటీవలే పార్టీ ప్రతినిధుల సమక్షంలో విజయవంతంగా మొదటి లెవల్ చెకింగ్ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ.వీ.ఎం ల పనితీరు, అవగాహన కల్పించేందుకు త్వరలోనే బూ త్ స్థాయిలో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగు తుం దన్నారు. సమావేశంలో ఆర్డీవో పద్మావతి, ఎన్నికల సెక్షన్ సూపరింటెంట్ రమేష్ రెడ్డి, బీజేపీ తరపున ఆర్. వేంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ తరపున వేణా చారి, కొండా రెడ్డి,ఎంఐఎం తరపున యం. ఏ రహీమ్, సీపీఎం నాయకులు ఎండీ జబ్బార్, సీపీఐ నుంచి రమేష్, టీడీపీ నుంచి సయ్యద్ జమిలుల్లా తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ చారి



వీపనగండ్ల : జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ చారి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ పిలుపుమేరకు.. రాష్ట్రవ్యాప్తంగా గురువారం నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి ఎంపీడీవో కార్యాలయంలో డీపీఓ, సురేష్, ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ కమలేశ్వర రావుకు గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని , కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమాలకు శ్రీకారం చుడుతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు, సీఐటీయూ నాయకులు, వెంకటయ్య, కృష్ణారెడ్డి , నరసింహ, ఈశ్వరమ్మ , రంగమ్మ , రాములమ్మ , సుంకులమ్మ పాల్గొన్నారు

నిందితుడికి జైలుశిక్ష, జరిమానా

వనపర్తి రూరల్ : 20, 4 ,2022 ఫిర్యాదు అయినటువంటి అత్యాచారం కేసులో మచ్చన్ షేక్ తండ్రి సచిన్ షేక్ వయసు (45) సంవత్సరాలు గ్రామం హల్సంపర, మండలం ముర్షిదాబాద్. జిల్లా పరిచయం బెంగాల్ రాష్ట్రం నీకి చెందిన ఇతను రామన్పాడు దగ్గర రైల్వే ట్రాక్ దగ్గర పని చేసేవాడని, ఎవరూ లేని సమయంలో పాపను శారీరక హింసించి అసభ్యంగా ప్రవర్తించి నానా ఇబ్బందులకు గురిచేసినాడని అమ్మాయి తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్సై మంజునాథ్ కేసును నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. డీఎస్పీ ఆనంద్ రెడ్డి ఈ కేసును పూర్తి చేసి రిమాండ్కు పంపించారు. బుధవారం డిస్ట్రిక్ట్ సునీత నేరస్తునికి రూ. 20 సంవత్సరాల ఆరు నెలల కఠిన కారాగార జైలుశిక్ష , రూ.2000ల జరిమానా విధించారని ఎస్పీ రక్షిత కె మూర్తి నాయుడు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి : వనపర్తి జిల్లా న్యాయస్థానంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పోస్టు ఖాళీగా ఉందని అందుకు న్యాయవాదులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా న్యాయధికార సేవ సంస్థ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. న్యాయవాదులు ఈ నెల 20వ తేదీ లోపు దరఖాస్తును జిల్లా కోర్టులోని న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



కొత్తకోట : కుటుంబ సమస్యలు.. దానికి తోడు అప్పుల బాధ తట్టుకోలేక వ్యక్తి అద్దెకు తీసుకున్న రూమ్‌లో ఓ వ్యక్తి ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొత్తకోటలో బుధవారం చోటుచే సుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లా, నందికొ ట్కూరు మండ లం, కొనిదెలా గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ నవీన్ కుమార్ రెడ్డి (43) ఈ నెల 2న కొత్తకోటలో ఓ లాడ్జీలో మధ్యాహ్నం రూం అద్దెకు తీసుకున్నాడు. బుధవారం మధ్యాహ్నం అదే రూమ్ లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సమస్యలు ఆర్థిక ఇబ్బందుల వలన ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై మంజునాథ్ రెడ్డి తెలిపారు. మృతునికి భార్యఇద్దరు పిల్లలు ఉన్నారని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

వార్డుల్లో పర్యటించిన బీఆర్ఎస్ నాయకులు



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని 15వ వార్డు కౌన్సిలర్ బండారు కృష్ణ, 16 వ వార్డు కౌన్సిలర్ పద్మ శేఖర్ యాదవ్ వార్డులలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ , పట్టణ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పలిసర్ రమేష్ గౌడ్ , మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, టీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి ఆయా వార్డులలో పర్యటించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా వనపర్తి జిల్లాలో జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గెలిచిన నాటి నుంచి వనపర్తి పట్టణంలో ప్రతి ఇంటికి చేసిన అభివృద్ధి పనులు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ , కేసిఆర్ కిట్టు, రైతుబంధు , రైతు బీమా , పింఛన్లు , డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, చెరువుల అభివృద్ధి . సుం దరీ కరణ పనులు , సీసీ రోడ్లు , డ్రైనేజీలు పార్కులు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ మంచినీళ్ల రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ సిస్టంతో అందంగా తీర్చిదిద్దడం జిల్లా అభివృద్ధి కోసం ఎంతో చేశారని వివరించారు. జిల్లాలో నూతన కలెక్టర్ కార్యాలయం , జిల్లా పోలీస్ కార్యాలయం, ఎంబీబీఎస్ కళాశాల నర్సింగ్ కళా శాల, మహిళా అగ్రికల్చర్ కళాశాల ,నిరుపేదలైనటువంటి మహిళలకు ప్రసూతి వైద్యశాల ,అందమైన రోడ్లు, భూగర్భ జలాలు పెరుగుటకు చెరువులలో నిండుకుండలా నీటిని నింపడం వనపర్తి పట్టణానికి నీటి వరదతో ముప్పు రాకుండా పలు ప్రాంతాల దగ్గర బ్రిడ్జీలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. రామ టాకీస్ దగ్గర వంతెన జేరిపోతుల మైసమ్మ దగ్గర చిట్యాల రోడ్డులో వంతెనలు ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి అంతరాయం కలవకుండా ముందుచూపుతో పలు బ్రిడ్జీలు ఏర్పాటు చేశారని తెలిపారు. రాబోయే రోజులలో ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు ఈ కార్యక్రమంలో పార్టీ విశ్లేషకులు అరుణ్ ప్రకాష్, ఒకటో వార్డు కౌన్సిలర్ కాగితాల లక్ష్మీనారాయణ, ఆవుల రమేష్ బాబు, కో ఆప్షన్ సభ్యులు గులాం ఖాదర్, ఎల్ఐసి కృష్ణ శీను ,మాజీ కౌన్సిలర్ హెచ్ఎం కుమార్ ,చిర్ల కేశవులు, పార్టీ నాయకులు కె వి కె రెడ్డి, భరత్ కుమార్ ,వజ్రాల రమేష్, ఇంతియాజ్, అస్లం తదితరులు పాల్గొన్నారు .

కాంగ్రెస్ పార్టీ వారికే కండువా కప్పి చేర్పించారు

వనపర్తి రూరల్ : హైదరాబాద్‌లో రేవంత్ రెడ్డి సమక్షంలో సోలిపూర్ గ్రామం , కోతులకుంట తండా నుంచి రేవంత్ రెడ్డిని కలిసిన వారందరూ ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న వారేనని మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న వారే నేడు మళ్లీ కొత్తగా కండువా కప్పుకొని ఫొటోలకు ఫోజులు ఇచ్చారు తప్ప కొత్తగా ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరలేదని అన్నారు. ఒకతను కోతులకుంట తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ చెందిన ఉపసర్పంచ్ అని మరొకతను సోలిపూర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డు మెంబర్ అని మిగతా వారందరూ వారి అనుచరులని వారు మాత్రమే కాంగ్రెస్‌లో చేరారని బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారని గందరగోళం సృష్టించడం తప్పా ఇంకేమీ లేదని అన్నారు. ఇలాంటి నీతిలేని విలువలు లేని అవమానకరమైన రాజకీయం చేయడం మానుకుంటే మంచిదని హితవు పలికారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన టీఆర్ఎస్ నాయకులు

వనపర్తి రూరల్ : వనపర్తి పట్టణంలోని స్థానిక రెండవ వార్డు టీఆర్ఎస్ పార్టీకి చెందిన వుండే కోటి శివ తండ్రి ముందుకూటి తిరుమలయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ తో పాటు స్థానిక కౌన్సిలర్ కాగితాల లక్ష్మీనారాయణ వారి గృహానికి వెళ్లి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాన్ని ఓదార్చారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ ఇన్‌చార్జి అరుణ్ ప్రకాష్ , కౌన్సిలర్లు బండారు కృష్ణ , దేవర్ల శేఖర్ , రహీం ,ఎల్ఐసి కృష్ణ , ఆవుల రమేష్ , పరంజ్యోతి, చీర్ల కేశవులు , మాధవపల్లి , శ్రీనివాసులు , అశ్విని , రమేష్ , ఇలియాస్ , సురేందర్ , అసలం తదితరులు పాల్గొన్నారు.

ఇంటి జాగా ఇచ్చేవరకు పోరాడుదాం : సీఐటీయూ

నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండల కేంద్రంలో ఇంటి స్థలం కావాలని గుడిసెలు వేసుకున్న పెదలందరికి పట్టాలు ఇవ్వాలని సమావేశం నిర్వహించారు.కేవీపిఎస్ నాయకులు హనుమంతు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ సహాయ కార్యదర్శి ఎం దశరథం మాట్లాడారు వారం రోజులుగా గుడిసెలు వేసుకోని వాన వస్తున్న ఇక్కడే జీవనం కొనసాగిస్తున్న గుడిసెలు వేసుకున్న వారికి తక్షణమే ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే దశల వారి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాత్రిపూట కరెంటు లేక నీటి సౌకర్యం లేక చీకట్లో నివాసం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అర్హులైనటువంటి వారందరికీ స్థలం ఇవ్వాలని పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన అధ్యక్షులు తరుణ్, లబ్ధిదారులు రామకృష్ణ గుండమ్మ ప్రమీల, ఎల్లస్వామి, వెంకటస్వామి, అరుణమ్మ, లక్ష్మి, కురువమ్మ పద్మ, శివకృష్ణ, రాజు, రఫీ, లక్ష్మి పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఫుట్ బాల్ రాష్ట్రస్థాయి జట్టుకు వినీత ఎంపిక

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లాలోని శారద హైస్కూల్ కు చెందిన హన్సిక సి ఎస్ ఆర్ హై స్కూల్ విద్యార్థిని వినీత జడ్చర్ల లోని డిగ్రీ కళాశాలలో జరిగిన ఫుట్‌బాల్ సెలక్షన్లో ఇద్దరూ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. వీరు నిజామాబాదులో 8 నుండి 11 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారెడ్డి. ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ ఎం పాండు .జిల్లా అధికారి సీతారాం, పిఈటి వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేష్, సత్యనారాయణ, శేఖర్ బాబు, నరేష్ సాయి శశాంక్ శ్రీకాంత్ క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

పశు వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి

తిమ్మాజిపేట : ప్రపంచ సంక్రమిత వ్యాధుల దినోత్సవం సందర్భంగా నేడు మండలంలో తిమ్మాజిపేట, అవంచ, మరికల్ గ్రామాలలో నేడు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి శ్రీవాణి తెలిపారు. పక్షుల నుంచి మనుషులకు మనుషుల నుంచి జంతువులకు వ్యాధులు సోకకుండా తప్పకుండా ఈ శిబిరాన్ని ఉపయోగించు కొవాలన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

వంగూరు : వంగూరు మండలం అన్నారం గ్రామం లో డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ మరియు యూత్ కమిటీ ఎస్సీ సెల్ బీసీ సెల్ కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడు రంగారెడ్డి ఉపాధ్యక్షులు వెంకటస్వామి యూత్ అధ్యక్షుడు బలయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈసారి అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేసి తీరుతామని వారు అన్నారు. ఇప్పటివరకు అచ్చంపేట నియోజకవర్గంలోని ఏ మండలంలో కూడా అభివృద్ధి జరిగింది శూన్యమని వారు అన్నారు. రానున్న రోజులు కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు కావున ప్రతి ఒక్క కాంగ్రెస్ శ్రేణులు కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పండిత్ రావు ,ఎంపీటీసీ రమేష్ గౌడ్ రావు , పాండురంగారెడ్డి ,నారాయణరెడ్డి, సతీష్ రెడ్డి హరీష్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి ,కృష్ణారెడ్డి, శివ విష్ణు ,లక్ష్మయ్య ,మల్లేష్ , తందితులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ యాదవ సహకార సంఘం అధ్యక్షుడిగా భీమయ్య యాదవ్

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం సదగోడు గ్రామంలో బుధవారం శ్రీకృష్ణ యాదవ సహకార సంఘం ముఖ్య నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోట్ల భీమయ్య యాదవ్, గౌరవ అధ్యక్షుడిగా పెద్ద వెంకట యాదవ్, ఉపాధ్యక్షుడిగా తిరుపతయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కోట్ల శ్రీను యాదవ్, సహాయదారుడుగా బాలయ్య యాదవ్, గౌరవ సలహాదారుడుగా యాదయ్య, సాయి,అంజి,మైబు,శ్రీరాములు,మల్లయ్య, రాకేష్, సైదులును ఎన్నుకున్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని అధికమించేలా చదవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు

నవతెలంగాణ- కందనూలు

ఉజ్వల భవిష్యత్ కోసం లక్ష్యాన్ని ఏర్పరచుకొని, విద్యార్థులు పట్టుదలతో చదవాలని నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేష్ బాబు సూచించారు. ప్రభుత్వం అందించే నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, బెడ్ షీట్స్ కార్పెట్, గేమ్స్ మెటీరియల్ ను జిల్లా జడ్జి 70 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. బుధవారం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని జిల్లా వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహాన్ని సందర్శించిన జిల్లా జడ్జి రాజేష్ బాబు మాట్లాడుతూ......రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వసతి గృహాలను సందర్శించాలని ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా తాము వసతి గృహాల విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను పరీక్షిస్తామని ఆయన తెలిపారు. .ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్ జి, వార్డెన్ హేమలత, కోర్టు సిబ్బంది దేవకి కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభ్యంతరాలను తెలపండి

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖలోని సమగ్ర శిక్షణ విభాగానికి సంబంధించిన మండల విద్యా కార్యాలయాలలో ఎంఐఎస్-కోఆర్డినే టర్లు, డేటాఎంట్రీ ఆపరేటర్లు, ఇనూజివ్ ఎడ్యూకేషన్ రిసోర్స్ పర్సన్స్ మరియు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డేటాఎంట్రీ ఆపరేటర్లు, ఏ పి ఒ పోస్టులను భర్తీ చేసేందుకు ధ్రువపత్రాల పరిశీలన పూర్తయిన వారి జాబితాను బుధ వారం నుండి www.deonagarkurnool.weebly.com ఎంఈవో,డీఈవో కార్యాలయాల్లో అందుబాటులో ఉంటుందని డీఈవో డాక్టర్ గోవిందరాజు బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబితాలో అభ్యంతరాలుంటే ఈ నెల 6లోగా రాతపూర్వకంగా అందుకు తగిన రుజువులతో డీఈవో కార్యాల యంలో తెలియజేయాలని కోరారు.

విద్యార్థి చంప చెల్లుమనిపించిన టీచర్



బిజినేపల్లి : మండలంలోని ఓ ప్రైవేట్ పాఠశాల లోని ఆభము శుభము తెలియని ఓ విద్యార్థి పై టీచరు అమానుషంగా ప్రవర్తించి విద్యార్థి చెంపపై కొట్టడంతో ఆ విద్యార్థి చెంప వాతలు పడ్డాయి. వివరాలలోకి వెళితే మండలంలో కారుకొండ గ్రామానికి చెందిన చైతన్య పద్మావతి దంపతుల మూడున్నర ఏళ్ల కుమారుడు గణనేత్రం మండలంలోని పాలెం గ్రామంలో శ్రీ గాయత్రి పాఠశాలలో నర్సరీ చదువుతున్నాడు. మంగళవారం సరిగ్గా చదవడం లేదని క్లాస్ టీచర్ విచక్షణారహితంగా కొట్టడం జరిగింది. విషయం ను పాఠశాల ప్రిన్సిపల్ రఫీని అడుగగా విద్యార్థిని కొట్టడం వాస్తవం కానీ టీచర్ అవగాహన లోపంతో ఇలా జరిగిందన్నారు. విషయంపై టీచర్ను స్కూల్ నుండి తొలగించడం జరిగిందని చెప్పారు మండలంలో ఉన్న ప్రైవేట్ స్కూళ్లలో తక్కువ వేతనాలతో శిక్షణ లేని ఉపాధ్యాయులను పెట్టుకుని చదువులు చెప్పిస్తున్నారు వారికి ఎలాంటి శిక్షణ లేకపోవడంతో విద్యార్థులపై ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపారు. అధిక అధిక ఫీజులు వసూలు చేస్తూ డబ్బేప్ర తమావధిగా భావిస్తూ స్కూలును నడుపుతున్నారు. దీనిపై మండల విద్యాధికారి చర్య తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రైవేట్ స్కూళ్లను పర్యవేక్షిస్తే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని విద్యార్థి తల్లిదండ్రులు వాపోతున్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే భరోసా



ఉప్పునుంతల : ఉప్పునుంతల మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గడ్డం లింగయ్య యాదవ్ మూడు రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగ్రామంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, భరోసా కల్పించారు.అదే గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన జిల్లెల్ల వెంకట్ రెడ్డి గారు అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని వారి ఇంటికీ వెళ్ళి పరామర్శించారు. ఎమ్మెల్యే బాలరాజు, ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు రవీంద్రరావు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు రూ. కోటి మంజూరు

తెలకపల్లి : మండల కేంద్రంలో సీసీ రోడ్లు అభివృద్ధి కార్యక్రమాల కోసం ముఖ్యమంత్రి ని అడిగి ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి 1 కోటి రూపాయలు మంజూరు చేయించినందుకు బుధవారం గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ని కలిసి పుష్పగుచ్చాలి ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఎన్నో రకాల సంక్షేమాలను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించి అభివృద్ధి చేస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డికి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు , ఎంపిటీసీలు మండల కేంద్రానికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

వాట్సాప్ లో పోటాపోటీ..

బల్మూరు రాజకీయ చర్చా వేదిక

- పేరుకే చర్చా వేదిక.. రాజకీయ విమర్శలు పొగడ్తలు
- పరామర్శలు శుభాకాంక్షల జోరు
- మండల నియోజకవర్గస్థాయి సమస్యలను చర్చించాలి

నవతెలంగాణ -బల్మూరు

' సోషల్ మీడియా సెల్ఫోన్ రూపంలో చేతికి వచ్చాక ముఖాముఖి చర్చలు, సంభాషణలు, కరచాలనాలు కరువయ్యాయి. వాట్సప్ గ్రూపులు క్రియేట్ చేసుకుని గుడ్ మార్నింగ్ హాయ్ లు శుభాకాంక్షలు తెలుపుతూ చర్చించుకునే స్థాయికి వచ్చారు.' ఇందులో భాగంగానే వాట్సాప్ లో బల్మూరు రాజకీయ చర్చా వేదిక సుమారుగా 700 పార్టిసిపేంట్లతో గ్రూపును ఏర్పాటు చేశారు. ప్రధానంగా అచ్చంపేట నియోజకవర్గంలో ఈ గ్రామంలోనైనా ఎంతటి మారుమూల గ్రామమైన ఆ గ్రామాలలో ఎవరైనా వ్యక్తులు చనిపోయిన లేదా యాక్సిడెంట్ అయ్యి గాయపడిన లేదా పెళ్లిళ్ల వంటి శుభకార్యాలు మరియు ఇతర కార్యక్రమాలు జరిగిన అక్కడికి రాజకీయ నాయకులు వెళ్లి వాలి పోతున్నారు. ఈ విషయాలను ఆయా పార్టీల కార్యకర్తలు నాయకులు సోషల్ మీడియా ఇన్చార్జులు అనేకంగా ఫోటోలు వీడియోలు పెడుతూ ఇతర







పార్టిసిపెంట్ల వాట్సప్ నింపేస్తున్నారని విమర్శిస్తున్నారు. శుభకార్యమైతే శుభాకాంక్షలు తెలుపుతూ అశుభకార్యమైతే ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నామని ఇంకా ముందుకు వెళ్లి తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించి ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారు. ఈ పార్టీ ఆ పార్టీ అని ఏమీ లేదు ప్రధానంగా ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ వారు గత సంవత్సర కాలంగా నిర్వహిస్తుండగా ఈ మధ్యకాలంలో మిగతా టిఆర్ఎస్ బిజెపి ఇతర పార్టీల వారు కూడా సంతాపాలు శుభకార్యాలకు వెళుతూ ఫోటోలు కు వదిలిస్తూ వాట్సాప్ నింపుతున్నారని పార్టిసిపెంట్లు విచారణ వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు రాష్ట్ర దేశ రాజకీయాలను చర్చిస్తూ అనేక విధాలుగా ఫోటోలు పెట్టడం జరుగుతుంది. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునే స్థాయికి ఈ గ్రూపులో మామూలు అయిపోయింది. రాజకీయ చర్చ వేదిక అని పేరు పెట్టి బల్మూరు మండల స్థాయి అభివృద్ధి పనులను చర్చించకుండా మరియు అచ్చంపేట నియోజకవర్గం చర్చించకుండా దేశ రాజకీయ రాష్ట్ర రాజకీయ పరిస్థితులను ఒకరిపై ఒకరు విమర్శిస్తూ చర్చ పెట్టడం మంచిది కాదని మరి కొందరు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా బల్మూరు రాజకీయ చర్చా వేదిక లో ఉన్నటువంటి సరైన విధంగా స్పందించి అభివృద్ధికి సంబంధించి చర్చలు జరిపేలా ఉండాలని కోరుతున్నారు.

విద్యార్థులకు తక్షణమే పాఠ్యపుస్తకాలు పంపిణీచేయ్యాలి : ఎస్ఎఫ్ఐ

పెంట్లవెల్లి : మండలం లో 10 గ్రామపంచాయతీలోని ఉన్నటువంటి అన్నీ ప్రభుత్వ పాఠశాలలకు ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫామ్స్ , అన్ని సబ్జెక్టులకు టీచర్స్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ పెంట్లవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు విద్యార్థుల సమస్యలపై ధర్నా చేశారు. అనంతరం మండల తహసీల్దార్ దామోదర్ కి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు



సులిగిరి తరుణ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని బుక్స్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితి ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు అన్ని రకాలైన మౌలిక సదుపాయాలు కల్పించాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈకార్యక్రమంలో పెంట్లవెల్లి మండల విద్యార్థులు రాకేష్, హర్ష ,రాజేష్ ,చరణ్, ప్రవీణ్ ,వంశీ, అభిలాష్ ,నవీన్ కుమార్, అరవింద్, శరత్ కుమార్, బాల యుగేందర్, శరత్ కుమార్, చరణ్, మనోజ్ కుమార్, రాకేష్, శశి ,చరణ్ ,మోక్షజ్ఞ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ - వెల్దండ

ఎన్నో ఏళ్లుగా పెట్టి చాకిరి చేస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయంలో వెంటనే రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం వెల్దండ మండల గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి వెల్దండ ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రేవంత్ రెడ్డి కి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ .26 వేలు అందించాలని , రూ 10 లక్షల ప్రమాద బీమా అందించాలని , మల్టీపర్పస్ ఉద్యోగాలను రద్దు చేయాలని , ప్రతి గ్రామ పంచాయతీ కార్మికునికి ఈఎస్ఐ ,పిఎఫ్ లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 6 నుంచి చేపట్టనున్న సమ్మె తో సమస్యలు పరిష్కరించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు మురళి లక్ష్మీనారాయణ,రాజేష్, వెంకటయ్య, యాదయ్య కృష్ణయ్య ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : గ్రామపంచాయతీ కార్మికులను రెగ్యుల రైస్ చేసి మల్టీ పరస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సిఐటియు కన్వీనర్ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని పెద్ద కార్పాముల గ్రామంలో గ్రామపంచాయతీ కార్మిక తో కలిసి ఈనెల ఆరవ


తాడురులో..

తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె వాలు పోస్టర్లను విడుదల చేశారు. అదేవిధంగా మరికల్ చంద్రకాంత్ ముష్టిపల్లి ఆదిరాల తదితర గ్రామాలలో గ్రామపంచాయతీ సెక్రటరీలకు సమ్మె నోటీసులను గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో నిరంజనమ, రేణుక, సువర్ణమ్మ మహేష్ బాబు, కురుమయ్య, ఆనంద్, పలు గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ ఆర్టీసీ డిపోకు అవార్డుల పంట

కందనూలు : నాగర్ కర్నూల్ ఆర్టీసీ డిపోలో ఆదాయం సాధించిన ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ఆర్టీసీ యాజమాన్యం బుధవారం హైదరాబాద్ ఆర్టీసీ కళ్యాణమండపం లో ఘనంగా సత్కరించారు. ఈ ప్రగతి చక్రం వార్షిక అవార్డుల ఆర్టీసీ ఎండి సంజన ఉన్నతాధికారులు అందించారు అవార్డులో కే సత్తయ్య డ్రైవర్ సేఫ్టీ అవార్డు దక్కించుకున్నారు డిపో మేనేజర్ ధరమ్ సింగ్ కి దసరా ప్రత్యేక సర్వీసుల ఆపరేషన్ అధికారుల విభాగంలో రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్నారు సంక్రాంతి చాలెంజ్ అవార్డులకు నాగర్ కర్నూల్ డిపో నుండి వి జగన్మోహన్ కండక్టర్ ఆంజనేయులు డ్రైవర్ అందుకున్నారు దసరా ఛాలెంజ్ అవార్డుకు నాగర్ కర్నూల్ డిపో నుండి ఎంఎన్ రెడ్డి పి గోవర్ధన్ రెడ్డి డ్రైవర్ డిపో మేనేజర్ ధరమ్ సింగ్ ఆధ్వర్యంలో నిలపాలని డిపో మేనేజర్ ఆకాంక్షం చారు.

ఫీజులకు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి : ఏఐఎస్ఎఫ్



నవతెలంగాణ- కందనూలు

ఫీజులకు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సూపరెండెంట్ కి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలల్లో విచ్చలవిడిగా పైసలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. (ఫీజుల పేరు మీద), ఈ ఫీజులకు నియంత్రణ చట్టం అనేది అమలు చేయాలన్నారు. , స్కూల్లో పేరు మీద పుస్తకాల వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలను తక్షణమే సీల్ చేయాలన్నారు. పర్మిషన్ లేని పాఠశాలను తక్షణమే గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో కనీస వసతులు లేకుండా ఇరుకు ఇరుకు తరగతి గదులలో కూర్చోపెట్టి ఆట స్థలం గాని మూత్రశాలలు గాని వెలుతురు లేనటువంటి తరగతి గదులలో విద్యార్థులకు చదువు బోధిస్తున్నారు నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు పర్మిషన్లు లేకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ తమ ఇష్టానుసారంగా వివరిస్తున్నారు. దీనిపై ఏఐఎస్ఎఫ్ గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కూడా వారు పట్టించుకోకుండా మాటలకే పరిమితమయ్యారు. తప్ప అధికారికంగా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి మన జిల్లాలో ఉన్నటువంటి కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో చేస్తున్నటువంటి దోపిడిని అడ్డుకట్ట వేసి పేద విద్యార్థులు అయినటువంటి తల్లిదండ్రులకు భారం మోపకుండా చర్యలు తీసుకో గలరని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు స్టీఫెన్, సోమశేఖర్, అరవింద్, మల్లికార్జున్, మధు, సతీష్, లక్ష్మణ్, ఇతరులు పాల్గొన్నారు

నూతన వంగడాలతో అధిక దిగుబడులు

- వ్యవసాయ సంచాలకు డాక్టర్ ఎం మల్లారెడ్డి



నవతెలంగాణ -తెలకపల్లి

సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నూతన వంగడాలతో అధిక దిగుబడుల ను సాధించవచ్చని దక్షిణ తెలంగాణ మండలి ప్రాంతీయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ ఎం మల్లారెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని బొప్పల్లి గ్రామంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, పాలెం దత్తత తీసుకున్న ప్రక్రియలో భాగంగా గ్రామ ఉప సర్పంచ్ నర్సింహ అధ్యక్షతన రైతులకు వ్యవసాయ పద్ధతులు నూతన వంగడాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ రాబోయే మూడు సంవత్సరాలు రైతులకు ప్రాంతీయ పరిశోధన స్థానం పాలెం ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయపరంగా తగు సూచనలు సలహాలను అందించనున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా నూనె గింజల ప్రధాన శాస్త్రవేత్త డా.ఎస్ వాణిశ్రీ మాట్లాడుతూ వేరుశనగ రకాలు,ఎరువుల వినియోగం, పత్తి పంట రకాలు, వివిధ పంటలతో కలుపు యాజమాన్యం, మట్టి నమూనా సేకరణ గురించి రైతులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు సదయ్య,శంకర్,శ్రీధర్,విజయ లక్ష్మి,అర్చన, మండల వ్యవసాయ అధికారి సందీప్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరైన ఎమ్మెల్యే హర్షం

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జోగులాంబ గద్వాల జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేస్తూ బుధవారం జీవోను విడుదల చేసిన సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్‌కి, మంత్రి హరీష్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరైన సందర్భంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి బైక్‌ర్యాలీగా పాత బస్టాండ్ వరకు వెళ్లి పాత బస్టాండ్, కృష్ణవేణి చౌక్ లో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని ఆనందాన్ని వ్యక్తపరిచారు. అనంతరం ఎమ్మెల్యే గారు మీడియాతో మాట్లాడుతూ గతంలో గత ప్రభుత్వాలు గత పాలకులు గద్వాల ప్రాంతాలలో ఎలాంటి విద్య సంబంధించిన కాలేజీలు రాలేదు పాలకుల పాలనలో ఆసియా ఖండంలోని అక్షరాలతో గట్టు మండలం వెనుకబడి ఉండేది వాటికి భిన్నంగా నేడు సీఎం కేసీఆర్ గారి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని చిట్టచివరి జిల్లా అయిన గద్వాల కూడా అన్ని జిల్లాలతో సమానంగా సీఎం కేసీఆర్ గారు బీసీ, ఎస్టీ, ఎస్టి మైనార్టీ, గురుకుల పాఠశాలలు, నర్సింగ్ కాలేజీ, పీజీ కాలేజీ, ఎంబీఏ, మెడికల్ కాలేజీ, వంటి విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఈ ప్రాంతంలో విద్యార్థులకు అవసరమయ్యే విద్యకు సంబంధించిన అన్ని కాలేజీలను ఏర్పాటు చేస్తూ ప్రతి ఒక్క విద్యార్థి చదువుకోవాలని వారు భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బి.యస్ కేశవ్, ఛైర్మన్ లు తిమ్మారెడ్డి, వెంకటేష్ , కౌన్సిలర్, వివిధ మండలాల యూత్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాల తనిఖీ

నవతెలంగాణ - కందనూలు



సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గల వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలను బుధవారం కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐడిఓసి గ్రౌండ్ ఫ్లోర్లోని కార్యాలయాలను కలెక్టర్ తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి సోమవారం ప్రజావాణి కి జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రజల సౌకర్యవంతంగా కూర్చునేలా కుర్చీలను ఏర్పాటు చేసే ప్రదేశాన్ని ఆయన పరిశీలించి, త్రాగునీటి వసతి కల్పించేందుకు కలెక్టర్ తన వ్యక్తిగత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ ఏ.ఓ, ఎన్ఐసి కార్యాలయాలతో పాటు మహిళా శిశు సంక్షేమ, గనులు భూగర్భ జల వనరులు తదితర శాఖలను తనిఖీ చేశారు. ఆయా కార్యాలయాల్లో నెలకొని ఉన్న వసతులను, నిర్వహణ తీరును గమనించి అధికారులకు పలు సూచనలు చేశారు.మొక్కలు గ్రీనరీ ని పరిశీలించి ప్రతిరోజు నీటిని మొక్కలకు అందించాలని సిబ్బందికి ఆదేశించారు.పరిశుభ్రత కలెక్టర్ సూచించారు. సిసి కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్ చర్చించారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ,ఎంపీ పరామర్శ



వంగూరు : వంగూరు మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ వేనేపల్లి లక్ష్మమ్మ అనా రోగ్యంతో బాధపడుతూ బుధవారం తెల్లవారుజామున తుది శ్వాస వదిలారు . అది తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు గువ్వల బాలరాజు, నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు బాధ్యత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం వీరి కుటుంబం ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని గతంలో భూమి పంచిన పోరాటంలో వీరి కుటుంబం ముందంజలో ఉన్నదన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, సీపీఐ(ఎం) నాయకులు శ్రావణ్ ,అంజనేయులు ,బాలస్వామి, శివరాములు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల పరిధిలోని ఉమ్మాపూర్ గ్రామానికి చెందిన ఆర్కపల్లి ఈశ్వరమ్మ నాలుగు రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగ్రామంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి మాజీ అధ్యక్షులు నరేందర్ రావు కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్ వైస్ చైర్మన్ మంద రాజేందర్ రెడ్డి హరినాథ్ రాజా రంగారావు నారాయణరావు శ్రీనివాస్ రెడ్డి అల్వాల్ రెడ్డి అంజన్ రెడ్డి శ్రీపతిరావు వెంకటేశ్వరరావు దేవా వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ శ్రేణులు తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన

వంగూరు : మండలంలోని సాకలి గుడిసెలు గ్రామపంచాయతీలో40 లక్షలతో సీసీ రోడ్లు, రూ.20లక్షలతో గ్రామపంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపనతెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో గ్రామాలకు మహర్దశ వచ్చిందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చాకలిగుడిసెలు గ్రామంలో రూ.40లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకు స్థాపన, రూ.20లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారం పూజిత రాజు పంచాయతీ రాజ్ మణిపాల్ నాయక్ ఉమ్మాపూర్ సర్పంచ్ అంజి స్థానిక నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

కోడేరు వాసికి ఎంఫిల్ పట్టా

కోడేరు : కోడేరు గ్రామ వాసి అయిన ఎండి రహీం ఖాద్రి మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొని విద్యాభ్యాసం కొనసాగించారు. ఆయన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో భాషాభివృద్ధి పీఠం, భాషా శాస్త్రం శాఖలో, ఆదురె ముస్లిం కథలు-భాషా శైలి విశ్లేషణ అను అంశంపై ప్రొఫెసర్ జిఎస్. గాబ్రియల్ పర్యవేక్షణలో పరిశోధన చేయడం జరిగింది. రహీం ఖాద్రి సమర్పించిన ఎంఫిల్ సిద్ధాంత గ్రంథానికి భాషా శాస్త్ర శాఖ డీన్ ప్రొఫెసర్ వై .ఆర్ శ్యామల అభినందించారు. వీరు చేసిన కృషికి గాను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారు ఎంఫిల్ పట్టాను అధికారికంగా ప్రకటించ డంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - బిజినేపల్లి

పీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు నాగర్ కర్నూల్ డీసీసీ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ మాజీ ఎమ్మెల్యే ఆదేశాలతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కూచకుళ్ల సుహసన్ రెడ్డి ఆధ్వర్యంలో గుడ్ల నర్వ గ్రామ అధ్యక్షునిగా లేట్ల బాలస్వామిని ఏకగ్రీవంగా ఎన్నిక ఎన్నారు. ఉపాధ్యక్షు డిగా పద్మ శ్రీనివాసులు, మల్లారెడ్డి రాజు , ప్రధాన కార్యదర్శిగా అతినారపు సంజీవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎండి ఆలీబాబా ను నియమించారు. ఈ కమిటీ లో గౌరవ అధ్యక్షులుగా లక్ష్మీకాంతరావు భీమనీ స్వామి కార్యవర్గ సభ్యులుగా కందనూలు రామస్వామి, గోపాల్ నాయక్ రాజు తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు నెల్లికంటి గోపాల్ రెడ్డి, కత్తె ఈశ్వర్ , మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యా వాలంటీర్లను నియమించుకోవాలి

- విద్యార్థుల తల్లిదండ్రులు
- పాఠశాలకు రూ. 20వేల విరాళం



ఊట్కూర్ : ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థులకు చదువులో ఇబ్బందికరంగా మారుతుండటంతో పిల్లల తల్లిదండ్రులు విద్యా వాలంటీర్లను నియమించుకోవాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. బుధవారం మండలంలోని అవుసలోనిపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో పిల్లల తల్లిదండ్రులకు పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఒకటో తరగతి నుంచి ఏడవ తరగతి వరకు పాఠశాల కొనసాగుతుందని పేర్కొన్నారు. వీటిలో ప్రస్తుతం దాదాపు 185 మంది విద్యార్థులకుపైగా విద్యను అభ్యసిస్తున్నా.. ఉపాధ్యాయుల కొరత ఏర్పడిందని పేర్కొన్నారు. ఇందుకు స్పందించిన విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి విద్యార్థికి రూ.800 చొప్పున దాదాపు లక్ష యాభై వేల వరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు విరాళంగా అందిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో దాదాపు రూ.20వేల వరకు వసూలు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఇవ్వటం జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల బృందం తెలిపారు. అవసరం ఉన్న ముగ్గురు విద్య వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని తమ పిల్లలకు నాణ్యమైన అందించాలని కోరారు. అనంతరం పిల్లల బోధన విషయంలో విరాళంగా ప్రకటించిన పాఠశాల పిల్లల తల్లిదండ్రులకు పాఠశాల యజమాన్యం కమిటీ, ఉపాధ్యాయుల బృందం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



ఊట్కూర్ : మండలంలోని తిప్రాస్‌పల్లి గ్రామంలోని రెండో అంగన్‌వాడీ సెంటర్‌ను బుధవారం సర్పంచ్ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్లు పిల్లల ఎదుగుదల వారి ఆటపాటలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జావీద్‌తో పాటు అంగన్వాడీ టీచర్స్ ఆయా పిల్లలు పాల్గొన్నారు.

నడక ఆరోగ్యానికి టానిక్ లాంటిది

- హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ సమన్వయకర్తలు



నర్వ : ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం 40 నిమిషాలు నడవాలని,అలా నడవడం ద్వారా ఎన్నో అనారోగ్య సమస్యలను దూరం చేయవచ్చని, నడక ఆరోగ్యానికి టానిక్ లాంటిదని హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ సమన్వయ కర్తలు శివకుమార్, నారాయణరెడ్డి సూచించారు. గురువారం గురు పూర్ణిమ సందర్భంగా హార్ట్‌ఫుల్నెస్ సంస్థ ఆధ్వర్యంలో పెద్ద కడుమూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యోగా, ధ్యానంపై మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. యోగా , ధ్యానం చేయడంవల్ల విద్యార్థుల్లో ఒత్తిడి తొలగి ప్రశాంతత లభించడంతో పాటు పాటు జ్ఞాపకశక్తి , ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జై నడిగడ్డ యువత ఆధ్వర్యంలో విద్యార్థులకు ఘన సన్మానం



గట్టు : జై నడిగడ్డ యువత ఆధ్వర్యంలో గట్టు మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల,బాలికల గురుకుల పాఠశాల,కేజీబీవీ పాఠశాల లో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో2023లో మొదటి రెండు ర్యాంకులతో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను గట్టు మండల కేంద్రం లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ కొండారెడ్డి తాహసీల్దార్ జుబేర్ , మొయినోద్దీన్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హరిప్రసాద్ , డిప్యూటీ తాహసీల్దార్ రవికుమార్ , జిల్లా జై నడిగడ్డ చీఫ్ కోఆర్డినేటర్ బొమ్మల రామకృష్ణ హాజరై మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలోని విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా జై నడిగడ్డ యువత సంస్థను ప్రత్యేకంగా అభినందించారు.జై నడిగడ్డ యువత సంఘం వ్యవస్థాపకులు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ పేద విద్యార్థులకు అండగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జి ల్లా సమన్వయకర్తలు పవన్ కుమార్,బొప్పల శ్రీ నివాసులు,రంగస్వామి గౌడ్, నర్సింహులుగౌడు, బీచుపల్లి అంజి, మ్యేహన్ గౌడ్, శ్యామ్ సుందర్ గౌడ్,అంజి, వీరేష్,,సత్యం, అశోక్ గౌడ్, కార్తీక్ గౌడ్,, రంగస్వామి గౌడ్,సుదీర్ గౌడ్, రామకృష్ణ, శ్యాంసుందర్ గౌడ్,గోవర్ధన్ గౌడ్, దుబ్బన్న, ఘటన్న, మద్దెల బండ ఈరణ్ణగౌడ్, మ్యేహన్ గౌడ్, మ్యేహన్, తిమ్మప్ప, గజేంద్రం, మీడియా ఇంచార్జ్ సురేష్, ఇంజన్న, దినాకర్,నర్సన్నఆర్ వీరేష్, లక్ష్మన్న, ప్రేమ్ రాజు తదితరులు పాల్గొన్నారు మ్యేహన్ గౌడ్, అంజి, వీరేష్,,సత్యం, అశోక్ గౌడ్, కార్తీక్ గౌడ్, మాచర్ల నరసింహులు గౌడ్, రంగస్వామి గౌడ్,సుదీర్ గౌడ్, రామకృష్ణ, శ్యాంసుందర్ గౌడ్,గోవర్ధన్ గౌడ్, దుబ్బన్న, ఘటన్న, మద్దెల బండ ఈరణ్ణగౌడ్, మ్యేహన్ గౌడ్, మ్యేహన్, తిమ్మప్ప, గజేంద్రం, మీడియా ఇంచార్జ్ సురేష్, దినాకర్,నర్సన్నఆర్ వీరేష్, లక్ష్మన్న, ప్రేమ్ రాజు పాల్గొన్నారు.

కలెక్టర్‌ని కలిసిన జెడ్పీటీసీ



గట్టు : నూతన కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ వల్లూరి క్రాంతిని గట్టు జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంత నాయుడు కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కేజీబీవీ పాఠశాలలో సీట్లు పెంచాలని కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. అనంతరం గట్టు మండల విద్యా పరిస్థితిపై కలెక్టర్ కి వివరించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

పూడికతీత పనుల పరిశీలన



జోగులాంబ గద్వాల : గద్వాల పట్టణంలోని రాజుల కాలం నాటి అతి పురాతన లింగంబావి పూడికతీత పనులను మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బావిలో వున్న చెత్త,చెద్దారం రాళ్లు, చెట్లను దగ్గరుండి తొలగించి బావి చుట్టూ ప్రక్కల పరిసరాలను శుభ్రం చేయించారు. వేసవి కాలంలో ఈ బావిలో ఈత నేర్చుకో వడానికి చాలామంది తమ తల్లిదండ్రులతో ఇక్కడికి వచ్చి ఈత నేర్పిస్తుంటారని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని లింగంబావిని, చొక్కాం బావిని శుభ్రం చేయించడం జరిగిందన్నారు. భవిష్యత్‌లోఈ రెండు బావిలో కూడా ఎటువంటి చెత్తచెదారం లేకుండా, ఎలాంటి ప్రమాదాలు చోటుచేసు కోకుండా చూడాలని జవాన్లకు చైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మురళి, టీ. శ్రీను, పూడూర్ కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు కోటేష్ , బొట్టుసుధాకర్,డీఈ, ఏఈ, మున్సిపల్ జవాన్లు , పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

'హరితహారం' లక్ష్యాన్ని పూర్తిచేయాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో పచ్చని చెట్లతో ఆహ్లాదవాతావరణం కలిగించే విధంగా మొక్కలు నాటి హరితహారం లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో హరిత హారం కార్యక్రమంపై మండల ఎంపీడీవోలు, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో గద్వాల్ నుంచి మల్దకల్ , అయిజ, గట్టు, అలంపూర్ చౌరస్తా నుం చి రోడ్డు మార్గాలలో ఇరువైపులా రెండు వరసలలో అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలని, యాక్షన్ ప్లాన్ తయారు చేసి రోడ్డు కిరువైపులా మొక్కలు కనిపించేలా వాటికి రక్షణ ఏర్పాటు చేసి నీరు పోసేందుకు వాచర్స్ను ఏర్పాటు చేయాలన్నారు. వర్షాకాలం కావడంతో ఎక్కడ ప్రభుత్వ స్థలం కనిపించిన అక్కడ మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.గతంలో పెట్టిన మొక్కల పెరుగుదల గ్యాప్ లలో మూడు మీటర్ల మొక్కలు నాటా లని పేర్కొన్నారు. అలంపూర్ చౌరస్తా నుంచి పట్టణం వరకు ప్లాంటేషన్ సరిగ్గా లేదని, రెండు వరసలలో మూడు ఫీట్ల మొక్కలు నాటాలని ఎంపీడీవోను ఆదేశించారు. అలాగే పుల్లూరు చౌరస్తా వద్ద ప్లాంటేషన్ చేయాలన్నారు. వారం రోజులపాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అన్ని ప్రాంతాలను పరిశీలించి ప్రణాళిక బద్ధంగా మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ వారీగా ఇంటర్నల్ రోడ్స్ ఏవైతే ఉన్నవో అక్కడ మొక్కలు నాటలని సూచించారు. గుర్తించిన ప్రభుత్వ స్థలాలలో మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని మండలాలో రోడ్ల వెంట ఉన్న రైతులు వారి వ్యవసాయ వ్యర్థాలను కాల్చివేయడంతో మొక్కలు కూడా కాలిపోతున్నాయని కలెక్టర్ దృష్టి కి తీసుకురాగా వెంటనే రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వారికీ అవగాహన కల్పించి రెండు వరుసల మొక్కలునాటి అవి ఎదిగేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశిం చారు. ప్రతి గ్రామంలోని సిగ్రిగేషన్ షెడ్,లలో గ్రీనరి ఉం డాలి. బృహత్ పల్లె ప్రకృతి వనాలలో మొక్కలు విరివిగా నాటాలని పేర్కొన్నారు. చెరువుల దగ్గర కాలువల ప్రక్కన అందమైన మొక్కలు పూల మొక్కలు నాటాలని అన్నారు. టెన్త్ బెటాలియన్ బీచ్ పల్లి ప్రాంతాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీచుపల్లి లో ప్లాస్టిక్ కవర్లు వినియోగించకుండా దుకాణదారులకు అవగాహన కల్పించి బట్ట సంచులు వాడేలా చర్యలు తీసు కోవాలన్నారు. అలాగే డస్ట్ బిన్లు ఏర్పాటు చేసి వాడి పడేసిన వ్యర్థ పదార్థాలు అందులో వేసేలాచర్యలు తీసుకో వాల న్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్నారని అడగగా 35 వేలమంది పనిచేస్తున్నారని, హరితాహారం కింద మొక్కలు నాటే కార్యక్రమం లో ఉన్నారని డీఆర్డీ ఏ తెలిపారు.ప్రతి జీపీలో కమ్యూనిటీ సోప్ కిట్ తప్పని సరిగా ఉండాలన్నారు. హరిత హారం మొక్కలు ఈ వర్షాకాలంలోనే లక్ష్యం నెరవేరేలా నాటాలన్నారు. ఎస్టిమేషన్ ,ప్లాన్ ఆధారంగా మొక్కలు పెరిగేల ఎంపీడీవోలు, ఎంపీఓ లు కృషి చేయా లన్నారు. ఎంపీడీవోలు ఎంపీఓలు గ్రామాలలో పర్యటించి రహదారి, ప్రభుత్వ స్థలాలు, కాలువలు, చెరువులు ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం బీసీ కుల వృత్తుల ఆర్థిక సహాయంపై మాట్లాడుతూ మండలాలకు వచ్చిన దరఖా స్తులను ఏ గ్రామం, ఏ మండలం, ఐడీ, పూర్తి చిరునా మాలతో ఎక్సెల్ షీట్ లో పూర్తి జాబితాను పంపాలన్నారు . ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, డిఆర్డిఏ ఉమాదేవి, జడ్పీ సీఈవో ముసాయిదా బేగం, బీసీ అభివృద్ధి శాఖ అధికారిని శ్వేతా ప్రియదర్శిని, నాగేంద్రం, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్ : కలెక్టర్



జోగులాంబ గద్వాల : ఆగస్టు-5 వరకు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు పంపాలని కలెక్టర్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ంబర్ లో జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ రెవిన్యూ,ఆర్ డీ ఓ లతో కలసి ఇంటింటా ఇన్నోవేటర్ 2023 సంవత్సరానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత 5 సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఇన్నోవేషన్, సృజనాత్మకతను ప్రోత్సహించడానికి తెలంగాణలోని మొత్తం 33 జిల్లాలు ఒకేసారి ఆయా జిల్లాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శనను నిర్వహిస్తున్నాయని, ఈ ప్రదర్శన జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని, గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలు తదితరవి అంగీకరించబడతాయని కలెక్టర్ తెలిపారు. తమ ఆవిష్కరణకు సంబంధించిన 6 వాక్యాలు, 2 నిమిషాల వీడియోను, ఆవిష్కరణ యొక్క 4 ఫోటోలు, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయసు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను సెల్ నంబర్ 9100678543 కు వాట్సాప్ చేయాలని తెలిపారు. ఇన్నోవేటర్స్ నుంచి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ ఆగస్ట్ 5 అని, అందుకున్న దరఖాస్తుల నుంచి మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత 5 ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ , రెవెన్యూ శ్రీనివాసులు, జెడ్పీ సీఈఓ ముసయిదా బేగం, ఆర్ డీ ఓ రాములు, డీపీఆర్ఓ చెన్నమ్మ ఈ డిస్టిక్ మేనేజర్ శివ, ఐ టి శాఖ రమేష్, శాంతి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి పాటుపడాలి ..

జోగులాంబ గద్వాల జిల్లాలో అన్ని రంగాలలో సహాయ సహకారాలు అందజేసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం నర్సంపేట ఆర్డీవోగా పనిచేసి జిల్లాకు రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చీర్ల శ్రీనివాస్, మర్యాద పూర్వకంగా కలెక్టర్‌ని కలిశారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సుచనల మేరకు జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని, జిల్లా అభివృధికి తోడ్పడుతానని అన్నారు. ఆర్ డీ ఓ రాములు, కార్యాలయ సూపరింటెండెంట్లు వరలక్ష్మి, రాజు, మదన్ మోహన్, సిబంది కలిసి అభినందనలు తెలిపారు.

గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమ్మె పోస్టర్ల విడుదల



గద్వాలలో..

జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్స్ జేఏసీ గోడపత్రికాలను ఏఐటీయూసీ, సీఐటీయూ, ఇఫ్ టీ యూ సంఘాల ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏం వెంకటస్వామి, ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి కార్తీక్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, ఇఫ్ట్ జిల్లా అధ్యక్షులు కృష్ణ, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగన్న , ఉపాధ్యక్షులు సత్యరాజులు పాల్గొని మాట్లాడారు. జులై 6వ తేదీ నుంచి జరిగే నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పీఆర్సీ 30శాతం పెంచాలనిడిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 ను సవరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని , పాత కేటగిరీలన్ని యధావిధిగా కొనసాగించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, గ్రామపంచాయ సిబ్బందికి అన్ని కార్మిక చట్టాలను వర్తించే విదంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులపై వేధింపులు అక్రమ తొలిగింపులు వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. జూలై ఆరవ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగే సమ్మెలో జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులు ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రవీణ్, హనుమేష్,ఎస్ఎఫ్ఐ నాయకులు బత్తాలాయ్య పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

అలంపూర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ రాజుకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ.నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12 వేల 769 గ్రామ పంచాయతీలు వున్నాయని, వాటిలో 50 వే ల మంది గ్రామ పంచాయతీ కార్మికులు పని చేస్తున్నారన్నారు. గత 20-30 సవత్సరాలుగా పని చేస్తున్న కార్మికులకు పీఆర్సీ నిర్ణయించిన ప్రకారం రూ.19వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఆయా గ్రామాలలో కనీస వేతనాలు లేక అరకొర జీతాలకు, ఒక జీతంలో ఇద్దరు, ముగ్గురు పనిచేస్తున్నారని అన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు, అసిస్టెంట్ గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రమోషన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. జీఓ 60 ప్రకారం.. ప్రతి ఒక్కరికీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.15వేల 600లు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ మండల యూనియన్ అధ్యక్షుడు మద్దిలేటి, కార్మికులు మహేందర్, ఈరన్న నాయుడు, దాసు, శివానందు, లాలన్న అఖిల్, మహేష్, శివ పాల్గొన్నారు.

కనీస వేతనాలు చెల్లించాలని సమ్మె నోటీస్

నర్వ : పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నర్వ మండల అధ్యక్షుడు రామచంద్రి డిమాండ్ చేశారు. గురువారం నుంచి తెలం గాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వ ర్యంలో ఎంపీఓ వేణుగోపాల్ రెడ్డి కి మండల పంచాయతీ కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ వర్కర్లను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గురువారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవిదిక సమ్మె ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల వర్కర్లు పాల్గొన్నారు.



అలంపూర్‌లో..



నర్వలో..

బాల్య వివాహాలు చేయరాదు : ఎస్ఐ



కోస్గి : బాల్య వివాహాలు చేయరాదని, బాల్య వివాహాలు చేయడం వల్ల శారీరక , మానసిక సమస్యలు ఏర్పడతాయని కోస్గి - 2 ఎస్ఐ నరేష్ అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా ఎస్ పీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు .. మండలంలోని కడెంపల్లి గ్రామంలో కళాబృందం పోలీసులు గ్రామ ప్రజలకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలు, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సీసీ కెమెరాల పై పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు. బాల్య వివాహాలు చేయరాదని 18 సంవత్సరాల నిండిన తర్వాతనే అమ్మాయిలకు వివాహం చేయాలని, అబ్బాయిలకు 21 సంవత్సరాలు దాటిన తర్వాతనే వివాహం చేయాలని అన్నారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా తస్మాత్ జాగ్రత్త పడాలని తెలిపారు. సైబర్ నేరానికి గురైతే 1930 కాల్ చేయాలని సూచించారు. దొంగతనాల నిర్మూలన గురించి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రుక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు : కలెక్టర్



నారాయణపేటటౌన్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు. బుధవారం నారాయణపేట మండల స్థాయి అధికారుల సమావేశంలో కలెక్టర్ అన్నారు. చదువు తోనే గ్రామం అభివృద్ధి చెందుతుందని, విద్యావంతులు ఉన్న గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. చదువులో వెనుకబాటులో ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ఏవిధంగా విద్యను అందించాలి, పాఠశాలలో ఇచ్చిన హెూం వర్క్ పనులు అసంపూర్తిగా ఉండటంతో విద్యార్థులు అభివృద్ధి చెందకపోడానికి ఓ కారణమన్నారు. విద్యార్థులకు ప్రత్యేక క్లాసులను నిర్వహించి , విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ లో విద్యాబోదన చేసిన వారిచే విద్యార్థులకు క్లాసులు నిర్వహించాలన్నారు. గ్రామంలో ప్రతి నెల నిర్వహించే గ్రామా సభలో విద్యార్థులు తల్లిదండ్రులు హాజరయేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో నిర్వహించే ప్రతి సమావేశానికి కూడా తప్పనిసరిగా రావాలని వారికీ సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో 45 రోజుల విద్య సంసిద్ధత ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 2వ,తరగతి నుంచి 5 వ తరగతి వరకు ప్రతి ప్రభుత్వ పాటశాలలో ప్రతి విద్యార్థికి వర్క్ బుక్, రెండు నోట్ పుస్తకాలను అంద చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా సీఈఓ జ్యోతి, డీపీ ఓ మురళి, సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, ఎంపీడీఓ రాజు, గ్రామ పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

- సీఐటీయూ తెలంగాణ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ జిల్లా అధ్యక్షులు

ఉండవల్లి : ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి సీఐటీయూ తెలంగాణ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో కోరారు. గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోలేని పరిస్థితి ఏర్పడిందని, జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఉండవెల్లి మండలం గ్రామాల్లోని విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు ప్రతిరోజు పాఠశాల వెళ్లడానికి రూ.50లు దాకా ఖర్చులు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్తోమత లేని పేద కుటుంబాలు చదివించుకోవడం కష్టంగా మారిందని వాపోయారు. ఇప్పటికైనా విద్యార్థులపై కనికరించి ప్రతి గ్రామానికి సకాలంలో బస్సులు తిరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. వర్షాకాలంలో ప్రైవేటు వాహనాలపై ప్రయాణించడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ చొరవ తీసుకొని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి ప్రజలు, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

పేటకు అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల

నారాయణపేటటౌన్ : నారాయణపేటకు నూతన అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలను ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నట్లు పేట ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే చొరవతో నారాయణపేట జిల్లా కేంద్రానికి అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని విద్యార్థులు ఈ సంవత్సరం నుంచే అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో చేరాలని సూచించారు. మామూలుగా 20 సీట్లు మాత్రమే ఉండే కళాశాలలో శాసన సభ్యుల చోరువతో నారాయణపేట లో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలకు 40 సీట్లను ఉండేవిధంగా ముఖ్యమంత్రిని ఒప్పించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

బదిలీలు సజావుగా నిర్వహించాలి

- తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి

కోస్గి : మోడల్ స్కూల్లో బదిలీలు సర్వీస్ పాయింట్ ఆధారంగా చేపట్టాలని టాపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం గుండుమాల్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ , జూనియర్ కళాశాలలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం నిర్వహిస్తున్న మోడల్ స్కూల్ బదిలీలలో సర్వీస్ పాయింట్లు ప్రత్యేక కేటగిరి పాయింట్లు, వెబ్ ఆప్షన్ల నమోదు, తదితర అంశాలను వివరించారు. ఏమైనా సమస్యలు, అభ్యంతరాలు ఉంటే ఎమ్మెల్సీ శ్రీ ఏవిఎన్ రెడ్డి ద్వారా విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్,ప్రిన్సిపాల్ బ్యులా. గుండుమాల్ అధ్యక్షులు రవీందర్, ప్రధాన కార్యదర్శి అనంతయ్య చంద్రకాంత్, వీరేందర్, రాజ భూషణ్ రెడ్డి, నరేంద్ర కుమార్, వెంకటకృష్ణారెడ్డి .నరేష్ తదితరులు పాల్గొన్నారు.

